తొలి వెలుగు
గురువారం, 16 సెప్టెంబర్ 2021
www.tolivelugu.com
హైదరాబాద్
తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)

## స్పుత్నిక్ వీ లైట్ ఓకే




**ఢిల్లీ, తొలివెలుగు:** రష్యన్ ప్రభుత్వ సంస్థ అభివృద్ధి చేసిన కరోనా వ్యాక్సిన్ స్పుత్నిక్ వీ.ఇది కూడా రెండు డోసుల వ్యాక్సిన్.తాజాగా ఇండియాలో కూడా థర్డ్ ఫేజ్ ట్రయల్స్ కు డీసీజీఐ అనుమతి ఇచ్చింది.ఈ వ్యాక్సిన్ ను ప్రముఖ ఫార్మా కంపెనీ డా.రెడ్డీస్ ఇండియాకు తీసుకొస్తోంది.

## లబ్ డబ్ : 15నిమిషాలు..11కి.మీ



**హైదరాబాద్, తొలివెలుగు :** హైదరాబాద్ నిమ్స్‌లో హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేశారు.మలక్ పేట్ యశోద నుంచి గ్రీన్ ఛానెల్ ద్వారా నిమ్స్‌కు గుండెను తరలించారు. యశోద లో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి గుండె సమస్య తో బాధ పడుతున్న వ్యక్తికి హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేశారు నిమ్స్ డాక్టర్లు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఏ క్షణమైనా..?





- ఎన్ కౌంటర్‌పై పెరుగుతున్న ఒత్తిడి
- సైదాబాద్ అత్యాచారం కేసులో..సస్పెన్స్
- ఇంతకీ పట్టుకున్నారా.. కుంటారా?
- అసలు ఇప్పటికే అదుపులో ఉన్నాడేమో
- మాజీ ఎంపీ కొండా అనుమానం
- మచ్చ చెరిపేసుకునేందుకు..ఎన్‌కౌంటర్?
- రంగంలోకి సూపర్ కాప్ సజ్జన్నార్!

**హైదరాబాద్, తొలివెలుగు:**

హైదరాబాద్ ఆరేళ్ల చిన్నారి, గిరిజన బాలిక అత్యాచారం హత్య నిందితుడిని ఎన్ కౌంటర్ చేయబోతున్నారా..? ప్రస్తుతం తెలంగాణలో ఇదే హాట్ టాపిక్. ముక్కుపచ్చలారని చిన్నారిని అత్యంత క్రూరంగా చిదిమేస్తే, నిందితుడిని పట్టుకోవటంలో.. బాధిత కుటుంబాన్నిన ఓదార్చటం లో సర్కార్ అలక్ష్యంపై రాష్ట్రవ్యప్తం గా తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో..అందరిలో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు ఐటీ మంత్రి కేటీఆర్ గంటల్లోనే పట్టుకున్నారని ట్వీట్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/


Chandrakanth Ujgare @royalchandraka1 · Sep 14, 2021
Replying to @KVishReddy
TS government is delaying to arrest rapist because ST community, shameless to say

Konda Vishweshwar Reddy
@KVishReddy

I think they are planning an encounter to hide the real truth.

He may not be hiding.
The police maybe hiding him and planning a secret encounter elimination.
@V6News
@hmtvnewslive
@Tolivelugu

> పోలీసుల తుపాకులు లోడ్ అయి ఉన్నాయ్.. రెండ్రోజుల్లో అసలైన వార్త వినొచ్చు అని ఒకరు, గ్రేట్ పోలీస్...గ్రేట్ ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారని మరొకరు.. ఇలా సైదాబాద్ చిన్నారి హత్యాచార ఘటనపై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నకామెంట్స్ ఇవి. ప్రభుత్వం తీరు, మంత్రుల అలసత్వంపై జనం భగ్గుమంటున్న సమయంలో ఎన్ కౌంటర్‌పై అనేక వార్తలొస్తున్నాయి.

## ఢిల్లీలో.. ఆ సోయి ఏమైంది?

**హైదరాబాద్, తొలివెలుగు:**



మోడీ సర్కార్ తెలంగాణకు అన్యాయం చేస్తోంటే కేంద్రంపై కేసీఆర్ ఎందుకు యుద్ధం చేయడంలేదని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది.వారం రోజులు ఢిల్లీలో ఉండి మోడీ, అమిత్ షాలతో పాటు ఇతర మంత్రులను కలసినప్పుడు తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గుర్తుకు రాలేదా అని ఆ పార్టీ నాయకులు నిలదీస్తున్నారు. అక్కడే ఉండి కేంద్రాన్ని కేసీఆర్ ఎందుకు నిలదీయ లేదని అడుగు తున్నారు. ఢిల్లీలోనేమో కేంద్ర పెద్దలతో అలయ్ బలయ్ తీసుకొని, హైదరాబాద్ వచ్చాకనేమో కేంద్రం అన్యాయం చేస్తోందని గగ్గోలు పెట్టడంచూసి ప్రజలు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## షా టైం ఇస్తే..
# దొర చిట్టా ఇస్తా



**హైదరాబాద్, తొలివెలుగు:**

సీఎం కేసీఆర్ అవినీతి మీద ఆధారాలతో సహా కాంగ్రెస్ ఫిర్యాదు చేసినా కేంద్రం స్పందించడం లేదని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు.కానీ అక్రమ ఆస్తులున్నాయని బీజేపీ అధ్యక్షుడు మాట్లాడుతున్నారని..సెప్టెంబర్ 17న రాష్ట్రానికి అమిత్‌షావస్తున్నందున ముగ్గురు ఎంపీలు,ఆరుగురు ఎమ్మెల్యేలు,ఒక ఎమ్మెల్సీకి అమిత్ షా అపాయింట్ మెంట్ ఇస్తే కేసీఆర్ అవినీతి పై ఆధారాలు అందచేస్తామని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు, మైనింగ్ ఇలాఅనేక అవకతవకలపై ఆధారాలతో ఫిర్యాదు చేస్తామని..ఆధారాలు లేవంటున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాకు అపాయింట్ మెంట్ ఇప్పిస్తే ఆధారాలు మేమిస్తామన్నారు. విపరీతంగా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## జల్లెడ పడుతున్నాం

**హైదరాబాద్, తొలివెలుగు:**



సైదాబాద్ చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడిని పట్టుకోవడానికి సైబరాబాద్ పోలీస్ కమిష నరేట్ పరిధిలో స్పెషల్ టీమ్స్‌ని ఏర్పాటు చేశామని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ప్రకటించారు. తెలంగాణ డీజీపీ మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్టేషన్లు అలర్ట్ అయ్యాయన్నారు.సైబరాబాద్ కమీషనరేట్ లోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో మఫ్టీ పోలీసులు, ఎస్వోటి, ఎస్బి, లోకల్ పోలీసులతో ప్రత్యేకంగా టీమ్స్‌తో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆయన ఇంట్లో.. సోదాలా?



**ముంబై, తొలివెలుగు:** ప్రముఖ నటుడు,కరోనా సమయంలో పేదల పాలిట దేవుడిగా మారిన సోనూసూద్‌కు చెందిన ఇండ్లు, కార్యాలయాల్లో ఐటీ రైడ్స్ జరిగాయి.ముంబై, లక్నో తో పాటు దేశవ్యాప్తంగా ఆరు చోట్ల ఐటీఅధికారులు తనిఖీలు చేశారు. సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం త్వరలో తీసుకు రానున్న దేశ్ కే మెంటార్స్ కార్యక్రమానికి సోనూసూద్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు.ఈ సమయంలోఐటీరైడ్స్ సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పోలిస్.. స్పందిస్తే బాగుండేది

**హైదరాబాద్, తొలివెలుగు:**



సింగరేణి కాలనీలో హత్యాచారానికి గురైన చిన్నారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు,దోషికి సరైన శిక్ష పడే వరకు జనసేన అండగా ఉంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జరిగిన దారుణం తనను ఎంతగానో కలచివేసిందన్నారు. నిన్న సాయంత్రం సింగరేణి కాలనీకి వెళ్లిన పవన్, ఆ బిడ్డ తల్లిదండ్రులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు."చిన్నారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తున్నాను. సభ్య సమాజం మాట్లాడుకోలేని ఘోరమైన సంఘటన ఇది.ఒక ఇంటి మీద అనుమానం ఉంది చూడమంటే పోలీసులు సకాలంలోచర్యలు తీసుకోలేకపోయారు.ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పెద్దలకు నావిన్నపం.. మంత్రి వర్గంలోని పెద్దలను పంపి బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులకు భరోసా కల్పించండి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ప్లేట్‌లో పెట్టి మరీ..!

- భారీగా భూ పందేరం




**హైదరాబాద్, తొలివెలుగు:** ఎల్ అండ్ టీ మెట్రోపై టీఆర్ఎస్ వైఖరి పూటకో రకంగా మారుతుంటుంది అనేది చరిత్ర చూస్తే తెలుస్తుంది. ఉద్యమ సమయంలో ఇది మెట్రో ప్రాజెక్టా...రియల్ ఎస్టేట్ అగ్రిమెంట్సా...అంటూ టీఆర్ఎస్ ఎన్నో ఆరోపణలు చేసింది. చారిత్రక కట్టడాల ముందు నుండి మెట్రో లైన్ ఎలా వేస్తారంటూ అసెంబ్లీ ముందు అలైన్మెంట్ మార్చమని వాదించింది.తీరా అధికారంలోకి వచ్చాక అవేవి కేసీఆర్ కు కనపడలేదు. తెర వెనుక ఏం జరిగిందో ఏమో కానీ మెట్రో తమ వల్లే అని గొప్పగా ప్రచారం కూడా చేసుకున్నారు. కరోనా కారణంగా ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రోకు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# గురి.. మరోసారి





**వాషింగ్టన్, తొలివెలుగు:**

అమెరికాను అల్ ఖైదా మళ్లీ టార్గెట్ చేయబోతుందా..?ఆఫ్ఘనిస్థాన్ నుండే అల్ ఖైదా దాడులకు ప్లాన్ చేస్తుందా..?ఆఫ్ఘన్ నుండి అమెరికా దళాలు వెళ్లిపోయాక... ఉగ్రవాదులు రగిలిపోతున్నారా..?అల్ ఖైదాకు తాలిబన్ల సర్కార్ ఫుల్ సపోర్ట్ ఇస్తుందా...?అంటే అమెరికా నిఘా అధికారులు అవుననే అంటున్నారు.రాబోయే రెండు సంవత్సరాల్లో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- ఆఫ్ఘాన్ వేదికగా అల్ ఖైదా కుట్ర!
- అగ్రరాజ్యంపై దాడికి తెగబడుతోందా?
- రెండేళ్లలో దాడి: యూఎస్ ఇంటెలిజెన్స్
- అవసరమైతే మళ్లీ ఆఫ్ఘనిస్తాన్
- డిఫెన్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ స్కాట్ బారియర్

## వాడిని పట్టిస్తే..
## 50,000 ఇస్తా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మైనర్ బాలిక
# అదృశ్యం

**మిర్యాలగూడ, తొలివెలుగు:**

హైదరాబాద్ సింగరేణి కాలనీ ఘోరం మరచిపోక ముందే.. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం శాంతి నగర్‌కు చెందిన మైనర్ బాలిక అదృశ్యమైంది. ఉదయం స్కూలుకి వెళ్లి తిరిగి రాక పోవడంతో కుటుంబ సభ్యులు భయంతో టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కన్నేస్తే కన్నుపీకేస్తాం.. అంటే ఇదేనా..?








**హైదరాబాద్, తొలివెలుగు:**

పేరు గొప్ప..ఊరు దిబ్బఅన్నట్టు తయారైంది తెలంగాణలో మహిళల రక్షణ పరిస్థితి.దేశంలోనే నెంబర్ వన్ పోలిసింగ్,ఎక్కడా లేని విధంగా షీ టీమ్స్..ఆధునిక పరిజ్ఞాన వినియోగంలో ఫస్ట్ ప్లేస్..అంటూ కేసీఆర్ సర్కార్ గొప్పలు చెప్పుకోవడం, జబ్బలు చరుచుకోవడమే గానీ.. అదంతా పైన పటారం, లోన లొటారమే. ఏడాదికేడాది తెలంగాణలో నేరాలు, ఘోరాలకు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా మహిళా రక్షణ అనేది ఓ మిథ్యగా మారిపోయింది.మహిళలపై నేరాలకు పాల్పడిన వారిలో 50 శాతం మందికి కూడా శిక్షలు పడటం లేదు తెలంగాణలో. నిందితులకు శిక్షపడేలా చేసేందుకు కావాల్సిన అధారాలు సేకరించడంలో రాష్ట్రపోలీసులు ఘోరంగా విఫలవుతున్నారు.సాధారణ కేసుల్లో 50 శాతం కన్విక్షన్ రేట్ ఉంటే..మహిళలమిస్సింగ్, అత్యాచారయత్నం, అత్యాచారం, హత్యల వంటి కేసుల్లో అదే రీతిన

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- తెలంగాణలో మహిళలకు భద్రత ఏదీ?
- రికార్డ్ స్థాయిలో రేప్,మిస్సింగ్ కేసులు
- రేప్ కేసుల్లో 40 శాతం దాటని శిక్షలు.
- జనం కోసం..అప్పుడప్పుడు సంచలనాలు
- నెంబర్ వన్ పోలీసింగ్ అంటూ గొప్పలు
- అత్యాధునిక వాహనాలు, భారీ బడ్జెట్
- నేషనల్ క్రైంరికార్డ్స్ బ్యూరో..తెలంగాణ 6వ స్థానం

## బిగ్ బాస్.. ఓ బ్రోతల్ షో

**హైదరాబాద్, తొలివెలుగు:** విశేష ప్రేక్షకాదరణ పొందిన బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్ ఇప్పటికే నాలుగు సీజన్ లను పూర్తిచేసుకుని 5వ సీజన్ లో కి అడుగుపెట్టింది.అయితే బిగ్ బాస్ షో పై సిపిఐ నేత నారాయణ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.బిగ్ బాస్ ప్రోగ్రాం ఓ బ్రోతల్ షో అంటూ మండిపడ్డారు.ఇది కూడా ఓ క్యాన్సర్ లాంటిదేనని నైతిక విలువలు దెబ్బతీసేలా..పిల్లల బుర్రలు పాడు చేసేలా ఉందన్నారు నారాయణ. నేరాలు పెరగడానికి ఇలాంటి కార్యక్రమాలే కారణమవుతున్నాయని అన్నారు.బయటికే ఇన్ని బూతులు నిపిస్తున్నాయని..కనిపించకుండా ఇంకేం జరుగుతోందో అని ఆందోళన వ్యక్తం చేశారు నారాయణ.

## ఆర్మీ పేరుతో.. కుచ్చుటోపీ

హైదరాబాద్, తొలివెలుగు: ఆర్మీ అధికారి పేరుతో ఓ వ్యక్తికి టోకరా వేశాడు ఒక సైబర్ కేటుగాడు,మొత్తం 5 లక్షల పైగా కాజేశాడు. బాగ్ అంబర్ పేట్‌కు చెందిన రాఘవ చారి హొతన ఇంట్లో ఉన్నసోఫా సెట్ ను విక్రయించాలి అనుకొని ఓఎల్ఎక్స్ లో ప్రకటన ఇచ్చాడు. ముఖేష్ కుమార్ నంటూ రాఘవ చారికి కాల్ చేసిన కేటుగాడు.. తాను ఆర్మీ అధికారిని అనిహొకార్యాలయంలో సోఫా అవసరముందని,తాను కొనుగోలు చేస్తానని చెప్పాడు. ఇద్దరి మధ్య 40,000రూ.కు ఒప్పందం కుదిరింది.మొబైల్‌కు ఒక లింకును పంపిస్తున్నానని,ఆ లింక్‌క్లిక్ చేసి పది రూపాయలు ట్రాన్సర్ చేసి కన్ఫామ్ చేయాలని సూచించడంతో రాఘవ చారి అలానే చేశాడు. దీంతో అతని ఖాతాలో డబ్బుముఖేష్ ఖాతాలోకి ట్రాన్సర్ అయింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రఘురామకు హైకోర్టులో చుక్కెదురు

హైదరాబాద్, తొలివెలుగు: జగన్,విజయసాయి బెయిల్ రద్దు పిటిషన్ మరో కోర్టుకు బదిలీ చేయాలంటూ హైకోర్టులో ఎంపీ రఘురామ కృష్ణరాజు పిటిషన్‌ని హైకోర్టు తిరస్కరించింది. బెయిల్ రద్దు పిటిషన్‌పై సిబీఐ కోర్టు ఇవ్వాళ ఉత్తర్వులు ఇవ్వకుండా ఆదేశాలు ఇవ్వాలని ఎంపీ రఘురామ కోరగా కోర్టు తిరస్కరించింది. పిటిషన్‌పై బలమైన వాదనలు లేకపోవడం,సీబీఐ కూడా పిటిషనర్ వాదనను తోసిపుచడంతో..రఘురామ కృష్ణరాజు పిటిషన్ ని కోర్టు తోసిపుచ్చింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇండియా మార్ట్ యాప్ అంటూ!

హైదరాబాద్, తొలివెలుగు: ఇన్వెస్ట్ మెంట్ యాప్ లింక్ ను వాట్సాప్ చేసిన ఓ సైబర్ దొంగ 10లక్షల పైగా కాజేశాడు.నగరానికి చెందిన వెంకట వంశీకృష్ణ అనే వ్యక్తి వాట్సాప్‌కు కొన్ని రోజుల క్రితం ఓ లింక్ వచ్చింది. ఇండియా మార్ట్ డాట్ కామ్ పేరుతో ఉన్న లింక్ ను క్లిక్ చేసిన వంశీకృష్ణ అందులో ఉన్నమ్యాటర్ చదివి ముందుగా 500 రూపాయలు ఇన్వెస్ట్ చేశాడు.ఆ వెంటనే అతనికి రెట్టింపు లాభం వచ్చింది.తర్వాత 1000 రూపాయలు..ఆపైన ఇన్వెస్ట్ చేయగా గంటల వ్యవధిలో లాభాలు కనిపించాయి. దీంతో 10లక్షలకుపైగా పెట్టుబడి పెట్టాడు.అయితే ఆ తర్వాత యాప్ తెరుచుకోవడం ఆగిపోయింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కరోనా డేంజర్ బెల్స్

ఢిల్లీ, తొలివెలుగు: దేశంలో కరోనా కేసులు రోజు రోజుకూ పెరుగుతూనే ఉన్నాయి.తాజాగా గడిచిన 24 గంటల్లో కొత్తగా 27,176 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.తాజా గణాంకాల ప్రకారం మొత్తం నమోదు అయిన కేసుల సంఖ్య...3,33,16,755కి చేరింది.అలాగే ఇందులో 3,25,22,171 మంది కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం దేశంలో 3,51,087 యాక్టివ్ కేసులు ఉన్నాయి.గడిచిన 24 గంటల్లో 38,012 మంది కోలుకొని డిశ్చార్జ్ అయ్యారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బాణాసంచా బ్యాన్

ఢిల్లీ, తొలివెలుగు: దీపావళి సందర్భంగా బాణాసంచాను బ్యాన్ చేసింది ఢిల్లీ ప్రభుత్వం.బాణాసంచాను నిల్వ చేయడం,అమ్మడం, ఉపయోగించడాన్ని నిషేధిస్తున్నట్టు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాజాగా ప్రకటించారు.దీపావళి సందర్భంగా గత మూడేళ్లుగా ఏర్పడుతున్న ప్రమాదకరమైన కాలుష్య స్థాయిలను పరిగణనలోకి తీసుకుని,ఈ సారి కూడా బాణాసంచాపై నిషేధం విధిస్తున్నామని తెలిపారు.ఈ మేరకు కేజ్రీవాల్ ఓ ట్వీట్ చేశారు.గత ఏడాది కూడా ఢిల్లీలో బాణాసంచాపై నిషేధం విధించింది ఆప్ ప్రభుత్వం.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇంటికో ఉద్యోగం ఏదీ..?

### సీఎంకు బహిరంగ లేఖ



**హైదరాబాద్, తొలివెలుగు:**

ఉద్యోగ ఖాళీల భర్తీ,నిరుద్యోగ భృతిపై ముఖ్యమంత్రి కేసీఆర్ కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హొబహిరంగ లేఖ రాశారు.రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించాలని బండి సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసు కోవాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు,నిరుద్యోగ భృతిపై విద్యార్థి, యువజన సంఘాలు, రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.ఇంటికో ఉద్యోగం ఇస్తానని ప్రచారం చేసిన కేసీఆర్,తన కుటుంబం,వారి బంధువులకు డజను ఉద్యోగాలిచ్చారని విమర్శించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కొరికి చంపేశాడు

**భద్రాద్రి, తొలివెలుగు:**

ఓవైపు ఆధునిక వైద్యం ఎంత అందుబాటులోకి వచ్చినా..మూఢ నమ్మకం రెండు నెలల చిన్నారి ప్రాణాన్ని బలి తీసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం అశ్వాపురంపాడు వలస ఆదివాసీ గ్రామానికి చెందిన పొడియం దేవయ్య,సంగీత దంపతులకు రెండు నెలల క్రితం ఓ బాబు జన్మించాడు.సోమవారం రాత్రి ఆ బాబుకు కడుపునొప్పి రావడంతో గుక్క పట్టి ఏడ్చాడు. దాంతో వారు ఓ నాటు వైద్యుడి దగ్గరకు వెళ్లారు. సదరు పెద్దమనిషి బాలుడి బొడ్డు చుట్టూ పంటితో కొరికాడు.నొప్పితో చిన్నారి మరింత ఏడవడంతో పసరుమందు సైతం పోశాడు.అలా కొరుకుతున్న చిన్న పేగు తెగిపోయింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆడియో క్లిప్‌తో..ఆటకట్టు

**లక్నో,తొలివెలుగు:**



ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో నేషనల్ లెవెల్ ఖోఖో ప్లేయర్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఘటన జరిగే ముందు బాధితురాలు తనతో ఫోన్ మాట్లడిన ఆడియో క్లిప్‌ను ఆమె స్నేహితురాలు పోలీసులకు అందించడంతో దాని ఆధారంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. సెప్టెంబర్ 10 న మధ్యాహ్నం 2 గంటల సమయంలో యువతి ఇంటర్వ్యూ నుంచి తిరిగి వస్తుండగా...బిజ్నోర్ రైల్వే స్టేషన్ లో కూలీగా పనిచేస్తున్న నిందితుడు షాజాద్ అలియాస్ హదీమ్ ఆమె వెంటపడ్డాడు. ఆమెను బలవంతంగా ఈడ్చుకెళ్లి సిమెంట్ కుప్పల మధ్య అత్యాచార యత్నం చేశాడు.అప్పటికే ఆమె ఫోన్‌లో మాట్లాడుతూ ఉంది. ఊహించని పరిణామానికి బిత్తరపోయిన బాధితురాలు సాయం కోసం కేకలు వేసింది. దీంతో భయపడిన నిందితుడు.. ఆమె దుపట్టా, అలాగే ఓ తాడుతో గొంతు బిగించాడు. ఆమె మూలుగు శబ్దాలు స్నేహితురాలికి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అక్కా.. నోరు మెదపరేంటి?

**హైదరాబాద్, తొలివెలుగు:**





సైదాబాద్‌లో గిరిజన చిన్నారి హత్యాచార ఘటనపై రాష్ట్రమంతా అట్టుడుకుతోంది.న్యాయం కావాలని ముక్తకంఠంతో నినదిస్తోంది. ఆరేళ్ల పాప అని కూడా చూడకుండా ఆ దుర్మార్గుడు చేసిన ఘోరాన్ని తలుచుకుని కన్నీరుపెట్టని మనిషి లేడు.తమకే సంబంధం లేకపోయినా, కోట్లాది మంది ఈ దారుణంపై మాట్లాడుతున్నా.. కచ్చితంగా స్పందించాల్సిన కొందరు మాత్రం కనీసం నోరు తెరకపోవడం విస్తుపోయేలా చేసింది. మంగ్లీ, శ్రీముఖి..ఈ ఇద్దరి తీరు ఇప్పుడు సోషల్ మీడియాలో బిగ్‌డిబేట్‌గా మారింది. సమాజంలో అట్టడుగున ఉన్న గిరిజన సామాజికవర్గం నుంచే వచ్చి,పేరు ప్రఖ్యాతులు సంపాదించిన వీరు..తమసామాజికవర్గానికే చెందిన ఓ ముక్కుపచ్చలారని పసిపాపపై ఇంత దారుణం జరిగినా..కనీసం స్పందించకపోవడం, ఖండించకపోవడం పట్ల

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# దళితబంధు సరే..ఈ దరిద్రమేంటి?

**జడ్చర్ల, తొలివెలుగు:**





దళిత బంధుతో దళితుల బతుకులను మార్చివేస్తానన్నప్రకటనలతో మభ్యపెడుతున్నముఖ్యమంత్రి కేసీఆర్‌కు..ఇతర వర్గాల్లోని నిరుపేదల వెతలే కనిపించడం లేదు. గూడులేని వారికి డబుల్ బెడ్‌రూం కట్టించి,వారి ఆత్మ గౌరవాన్ని నిలబెడతానని ఏడేళ్లుగా గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప మాట నిలబెట్టుకున్న దాఖలాలు లేవు.మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండటానికి ఇల్లులేని ఓ కుటుంబం మరుగుదొడ్డినే నివాసంగా మార్చుకోవటం టీఆర్ఎస్ సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనం. జడ్చర్ల మండలం తిరుమలగిరికి చెందిన సుజాత కుటుంబం పడుతున్న పాట్లు ఇవి. భర్తచనిపోయిన సుజాత తన ఇద్దరు పిల్లలు,అత్తతోకలిసి ఇందులో ఉంటోంది.ఒక్కరు మాత్రం తలదాచుకోగలిగే ఈ మరుగుదొడ్డిలో ఉంటూ.. ఎండకు, వానకు,చలికి తిప్పలు పడుతూ... రోజు నరకం అనుభవిస్తోంది ఈ కుటుంబం.ఉప ఎన్నిక ఉన్న చోట.. అవసరం లేకపోయినా కమ్యూనిటీ హాళ్లు,కుల

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- నిలువనీడ లేక..మరుగుదొడ్డిలో
- పాలమూరు జిల్లాలో దీనావస్థ
- ఆత్మగౌరవం కాపాడటం ఇదేనా సారూ?
- డబుల్ బెడ్ రూం ఇచ్చేదెన్నడు..?
- ఇక్కడ ఎన్నిక లేనందుకే ఇంత లేటా?

## ఇప్పటికింకా..డ్రగ్స్ కేసులో!



**హైదరాబాద్, తొలివెలుగు :** డ్రగ్స్ కేసు విచారణలో భాగంగా ఈడీ విచారణకు ముమైత్ ఖాన్ హాజరయ్యారు.మనీలాండరింగ్, అకౌంట్ స్టేట్మెంట్‌లు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ముమైత్ ఖాన్ ను అధికారులు విచారించారు.గతంలో కూడా ముమైత్ ఖాన్ ఈడీ అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు.ఇప్పటికే ఈ విచారణలో భాగంగా డైరెక్టర్ పూరిజగన్నాథ్,ఛార్మి,రకుల్ ప్రీత్ సింగ్, రవితేజ, నవదీప్ విచారణకు హాజరయ్యారు. తర్వాత తరుణ్, తనిష్ కూడా విచారణకు హాజరు కానున్నారు.